సాక్షి

SAKSHI TELUGU

16th APRIL, 2019

# పూర్వ విద్యార్థులు పట్టుగొమ్మలు



మెరుపు తీగెల విన్యాసం



ఆటాడి చూపిస్తాం

- ఐఐటీ డైరెక్టర్ రాజ్‌కుమార్

**భువనేశ్వర్:**

విద్యాసంస్థలకు పూర్వ విద్యార్థులు పట్టుగొమ్మలు. వర్ధమాన విద్యార్థి తరానికి వీరు ప్రేరకులు. స్థానిక భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) పూర్వ విద్యార్థులు ఈ అమూల్య సంప్రదాయానికి నిలువెత్తు తార్కాణమని ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.వి.రాజకుమార్ అన్నారు. ఈ సంస్థ ద్వితీయ పూర్వ విద్యార్థుల భేటీ వేడుకలను పురస్కరించుకుని ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. గడిచిన దశాబ్ద కాలంలో ఇంజినీరింగ్ విద్యా రంగంలో పలు శాఖల్లో అత్యున్నత శిఖరాల్ని అందుకుంటున్న పూర్వ విద్యార్థులను ఈ సంస్థ పుట్టినిల్లుగా ఆదరిస్తుందని చెప్పారు. ఏటా ఇలా భేటీ కావడం వర్ధమాన తరాల్లో కొత్త ఉత్సాహాన్ని ప్రేరేపించి నిత్యం మేధావంతుల్ని ఈ సంస్థ ఆవిష్కరించేందుకు దోహదపడుతుందని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు కొనియాడారు. కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న పూర్వ విద్యార్థులతో పాటు పలు ప్రపంచ దేశాల్లో స్థిర పడిన ఎందరో విద్యార్థులు వీడియో కాన్ఫరెన్సులో ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం వారి సాంకేతిక పరిజ్ఞానానికి అద్దం పట్టింది. పాత జ్ఞాపకాల్ని నేటి తరం విద్యార్థులతో పంచుకునేందుకు ఇదో అపురూప అవకాశంగా పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. పాటలు, ఆటలు, కేకలు, కేరింతలు, మధురానుభూతుల బాతాఖానీ వంటి పలు ఆహ్లాదభరిత కార్యక్రమాలతో స్థానిక ఐఐటీ క్యాంపస్ 3 రోజులపాటు పండగ కళ సంతరించుకుంది. కార్యక్రమంలో కమాండర్ వి.కె.జైట్లీ, పూర్వ విద్యార్థుల వ్యవహారాలు, అంతర్జాతీయ వ్యవహారాల డీన్ స్వరూప్ కుమార్ మహాపాత్రో అతిథులుగా పాల్గొన్నారు.